

## తెలంగాణ 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో బ్రౌంజ్ మెడల్ సాధించిన ఖేడ్ వాసి

నారాయణఖేడ్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) హైదరాబాద్ లో జరుగుతున్న తెలంగాణ 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్ బాడ్మింటన్ సింగల్స్ విభాగంలో లో రేంజ్ 1 నుండి పాల్గొని బ్రౌంజ్ మెడల్ సాధించిన నారాయణఖేడ్ బాడ్మింటన్ క్రీడాకారుడు అబ్దుల్ సాజిద్ ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐజీపీ గజరావ్ భూపాల్ బహుమతి ప్రదానం చేయడం జరిగింది. సాజిద్ విజయం పట్ల 4వ బేటాలియన్ కమాండెంట్ డి శివప్రసాద్ రెడ్డి , అధికారులు, సిబ్బంది మరియు రేంజ్ 1 అధికార పెద్దలు ఏసీ శ్రీధర్ రాజా , ఓ సి విజయ్ , నారాయణఖేడ్ బాడ్మింటన్ అసోసియేషన్ బృందం, మరియు నారాయణఖేడ్ప్రజలు, వ్యాయమ ఉపాధ్యాయులా సంఘము ప్రత్యేక అభినందనలు తెలిపారు.




శనివారం 21-2-2026 | పేజీలు : 10







### అధికారుల చూపు కరువు

### ఖేడ్ లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ దుకాణాలు

### ఎక్సైజ్ అధికారుల మాయాజాలం

### మామూలు మత్తులో అధికారులు

2లో



- ఎక్సైజ్ అధికారుల అండదండల తోనే పారిశ్రామిక వాడ ప్రాంతంలో వైన్ షాప్ అండదండలు
- పలు గొడవలకు దారితీస్తున్న సంబంధిత అధికారుల నిర్లక్ష్యం అంటున్న ప్రజలు
- మద్యం మత్తులో యువకుల ఇరువర్గాల దాడులు
- పలు అధికారులకు మామూలు ఇచ్చామంటున్న వైన్ వైన్ షాప్ యజమాన్యం

2లో

# పారిశ్రామికవాడలో వైన్స్ షాప్ ఇబ్బందులు పట్టించుకోని అధికారులు










## బిక్య తాండ సర్పంచ్ విజయ్ నాయక్‌ను పరామర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్ గుప్తా

శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 20: శివ్వంపేట మండల కేంద్రంలోని బిక్య తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ విజయ్ నాయక్ తండ్రి విట్టల్ నాయక్ గారు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి మృతి చెందారు.సన్నిహితుల ద్వారా విషయం తెలుసుకున్న శివ్వంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా సర్పంచ్ విజయ్ నాయక్‌ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చుతూ,విట్టల్ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుపతి రాథోడ్, ఉమ్మడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గడ్డమీద కృష్ణ,తాండ ఉప సర్పంచ్ సుమన్,గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ నాయక్, కిషన్ నాయక్,పింకు నాయక్,సురేష్,నాన్యాలు నాయక్, రాజేందర్ నాయక్ తదితర తాండవాసులు పాల్గొన్నారు.

## బిక్య తాండ సర్పంచ్ విజయ్ నాయక్‌ను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 20:** శివ్వంపేట మండల కేంద్రంలోని బిక్య తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ విజయ్ నాయక్ తండ్రి విట్టల్ నాయక్ గారు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి మృతి చెందారు.ఈ విషాదవార్తను తాండవాసుల ద్వారా తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సర్పంచ్ విజయ్ నాయక్‌ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చుతూ,విట్టల్ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. బాధిత కుటుంబానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుమన్,గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ నాయక్,కిషన్ నాయక్,పింకు నాయక్,సురేష్,నాన్యాలు నాయక్, రాజేందర్ నాయక్ తాండవాసులు పాల్గొన్నారు.





# బెల్టు జోరు!

నారాయణఖేడ్,ఫిబ్రవరి 20 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మద్యం ఏరులై పారుతున్న అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లికో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తూ,అందినకాడికి దండుకుంటు న్నారు.నివాస గృహాలు,చిన్నచిన్న కిరాణా షాపులలో కావాల్సినంత మద్యం దొరుకు తుంది. వైన్ షాపులు,బార్లలో సమయం ప్రకారం మద్యం లభ్యమవుతుండగా బెల్టు షాపులలో 24 గంటలు మద్యం అందుబాటులో ఉంటుంది.ఎప్పుడంటే అప్పుడు,ఏ బ్రాండ్ అంటే ఆ బ్రాండ్ వైన్ షాపుల మాదిరిగా ఇళ్లలోనే లభ్యమవుతుంది. కిలోమీటర్ల దూరంలోని వైన్ షాపులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా 10 నుంచి 20 రూపాయలు ఎక్కువ ఇస్తే గ్రామం, తాండాలలోనే మద్యం దొరుకుతుంది.మద్యం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు అధిక లాభాలు ఉండడం, మద్యం విక్రయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుండటంతో వైన్ షాపుల నిర్వాహకులు ఇష్టారీతినా వ్యవహారిస్తున్నారు.సంబంధిత శాఖ అధికారులు తమ టార్గెట్లు చేరుకునేందుకు నిర్వాహకులు బెల్ట్ షాపులను ఏర్పాటు చేయిస్తూ అక్రమంగా మద్య అమ్మకాలు సాగించేలా ప్రోత్సహిస్తు న్నారని ఆరోపణలు ఉన్నాయి. వైన్ షాపుల నుండి ఎంఆర్పి ధరలకే కొనుగోలు చేస్తున్న బెల్టు షాపుల నిర్వాహకులు క్వార్టర్ పై 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు.

**అక్రమంగా సిట్టింగులు ఏర్పాటు**

బెల్ట్ షాపుల్లో సిట్టింగ్ ఏర్పాటు చేస్తున్న పట్టించుకునే వారు లేరు.ఆహార పదార్థాలు తయారు చేస్తూ మందు బాబులకు అందజే స్తున్నారు.బార్ అండ్ రెస్టారెంట్ల మాదిరిగా బెల్ట్ షాప్ లో చికెన్,మటన్, గుడ్లు,ఆమ్లెట్ పదార్థాలను వండి అందజేస్తున్నారు.

**నిద్రావస్థలో అబ్కారీ శాఖ**

విచ్చలవిడిగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్న అబ్కారీ శాఖ అధికారులు చూసి ఉన్నట్లు వ్యవహరిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిర్లిప్తతతో మద్యం కల్తీ కూడా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా బెల్టు షాపుల్లో కర్ణాటక నుండి తీసుకువచ్చిన కల్తీ మద్యం అమ్ముతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కల్తీ మద్యం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది,అయినా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు.వైన్ షాపులు,బెల్ట్ షాపు నుండి మామూలు అందుకుంటున్నారన్న బహిరంగ ప్రచారం జరుగుతుంది.బెల్టు షాపుల,అక్రమ మద్యం సరఫరా వివరాలు సిఐ,ఎస్సై లకు సమాచారం ఇద్దామంటే అసలు అధికారులు ఫోన్ లిఫ్ట్ చెయ్యరనేది ప్రజల ఆరోపణ.అన్ని వైన్ షాపుల నుండి ఆటోలు,ద్విచక్ర వాహనాలపై కాటన్ల కొద్దీ మద్యం బెల్ట్ షాపులకు తరలుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.అధికారులకు బెల్ట్ షాపుల గురించి, వాహనాలపై అక్రమ మద్యం తరలింపు తెలిసిన ఎందుకు పట్టించుకోవడం లేరు? ఖేడ్ ఎక్సైజ్ అధికారులపై పై అధికారులకు ఫిర్యాదు చేసిన కనీసం చలనం లేకపోవడంతో జిల్లా అధికారులు కూడ మామూలు మత్తులో ఉన్నట్లు ప్రజలు గుసగుసలాడుతున్నారు.

# పారిశ్రామికవాడలో వైన్స్ షాప్ ఇబ్బందులు పట్టించుకోని అధికారులు...

మనోహరాబాద్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి ) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని టీజీఐసీ పారిశ్రామిక ప్రాంతంలో కల్లకల్, ముప్పిరెడ్డిపల్లి, కూడలిలో ఏర్పాటు చేసిన వైన్ షాపులో తరచు గొడవలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గొడవలు జరగగానే పోలీసులకు ఫిర్యాదు చేసిన తాగిన మద్యం ప్రియులను మేమేం అనలేమని మాకు ఎలాంటి సంబంధం లేదని స్థానిక పోలీసులు అంటున్నారు. ఇలా అయితే ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి కూరగాయలు లేక ఇతర నిత్యవసర సరుకులను తేవడానికి వెళ్లి మద్యం తాగడంతో ఎవరు గుర్తు తెలియని వ్యక్తి దాడులకు పాల్పడితే 100 కి కాల్ చేస్తే ఆలస్యంగా వస్తున్న పోలీసులు వైన్ షాప్ పారిశ్రామికవాడలో ఎలా అనుమతిచ్చారని రానున్న రోజుల్లో ఎక్సైజ్ అధికారులను నిలదీస్తామని ప్రజలు అంటున్నారు. ఇతర ఎక్కడైనా బెల్ వైన్ షాప్ ల వద్ద నుంచి మద్యం తాగి వస్తే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు తప్ప పారిశ్రామిక వాడలో ఎందుకు మద్యం తాగిన వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తలేరని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రధాన కూడలి వద్ద పారిశ్రామికవాడలో వైన్ షాప్ ఉండడంతో మద్యం తాగిన మత్తులో యువకులు పలువురు గొడవలు పడుతుంటే పోలీసులు కానీ ఎక్సైజ్ అధికారులు గానీ పట్టించుకోకపోవడం శోచనీయమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతంలో వైన్ షాప్ ఏర్పాటు చేయడమే తప్పని తెలిసిన ఎందుకు ఇలా ఏర్పాటు చేశారని పలువురు అడగగా పలు అధికారులు నా చేతిలో ఉన్నారంటూ వైన్ షాప్ యజమాని వత్తాసు పలుకుతున్నారు. అధికారులకు ఎవరికైనా చెప్పుకోరి అధికారులకు నెలనెల మామూలు ఇస్తున్నామని వైన్ షాప్ యజమాన్యం పలువురుతు అన్నట్లుగా విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోని టీజీఐసీ పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న వైన్ షాప్ పై చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ఎక్సైజ్ సీఐ వివరణ:**

టీజీఐసీ పారిశ్రామిక ప్రాంతంలో వైన్ షాప్ ఏర్పాటు అనుమతి ఎలా ఇచ్చారని ప్రజా జ్యోతి ఎక్సైజ్ ని వివరణ కోరగా నర్సాపూర్ ఎక్సైజ్ ముస్తఫా ఫోన్ బిజీ టోన్ పెట్టుకోవడం సహజం కాదని మీడియా వర్గాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి ఇప్పటికైనా ప్రజల మేలుకోరే అధికారులుగా ఉండాలని లేదంటే మామూళ్ల మత్తులకు అలవాటు పడి మాకెందుకులే అన్నట్టుగా ఉంటే ప్రజా జ్యోతి నీతి నిజాయితీతో అధికారులను బయటపెడుతుందని దమ్మున్న పేపర్ దినపత్రిక ప్రజా జ్యోతి అని ప్రజా జ్యోతి రిపోర్టర్ తెలిపారు.

# అన్యాయాన్ని ఎదిరించే ధీరుడు ఎంబడి దత్తు రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నిక

నారాయణఖేడ్ ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి) ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలు నిజామాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యాప్తంగా భారీ సంఖ్యలో ప్రతినిధులు, విద్యార్థి నాయకులు, కార్యకర్తలు హాజరై సంస్థ భవిష్యత్ దిశ, విద్యా విధానాలు, విద్యార్థుల సమస్యలపై విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా నుండి ఎంబడి దత్తు రెడ్డి ని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంబడి దత్త రెడ్డి మాట్లాడుతూ.....నాపై రాష్ట్ర నాయకత్వం మరియు ప్రతినిధులు ఉంచిన విశ్వాసానికి ఇది నిదర్శనం అని జిల్లాలో విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయడంలో, విద్యార్థుల హక్కుల సాధనలో దత్తు రెడ్డి చూపుతున్న చురుకుదనం, నిబద్ధత, పోరాట పటిమకు గుర్తింపుగా ఈ



బాధ్యతను ఇవ్వడం జరిగిందన్నారు. నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకున్న రాష్ట్ర నాయకత్వానికి మరియు మహాసభ ప్రతినిధులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ బాధ్యతను ఒక గౌరవంగా కాకుండా, మరింత బాధ్యతగా స్వీకరిస్తున్నాను. సంగారెడ్డి జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు --- ఫీజుల భారం, హాస్టల్ సౌకర్యాల లోపం, స్కాలర్‌షిప్ సమస్యలు, ఉపాధ్యాయుల కొరత, ప్రైవేటీకరణ ప్రభావం వంటి అంశాలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తా న్నారు. విద్య హక్కు --- అమ్మకం కాదు అనే నినాదంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. అలాగే, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు సమాన విద్యా అవకాశాలు కల్పించడం, ప్రతి విద్యార్థి స్వరాన్ని ప్రభుత్వానికి వినిపించేలా ఉద్యమాలను మరింత విస్తరించేందుకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికతో సంగారెడ్డి జిల్లాలో ఏఐఎస్ఎఫ్ కార్యకలాపాలు మరింత చురుకుగా మారనున్నాయని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాకు గౌరవం తీసుకువచ్చిన దత్తు రెడ్డి కి జిల్లా నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.



## శాంతినికేతన్ పూర్వ విద్యార్థులు పీజీ మెడికల్ లో ఉత్తమ ర్యాంకులు

### మాలిపటేల్ ప్రభు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి.

సదాశివపేట ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి:పట్టణం నందు గత 28 సంవత్సరాలుగా నడపబడుతున్న శాంతినికేతన్ విద్యాలయం విద్యార్థులు ఎన్నో రంగాలలో అద్భుత ప్రతిభను చాటి ఉత్తమ పౌరులుగా ఎదగడం శాంతినికేతన్ విద్యాలయానికి గొప్ప గర్వకారణం అని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాలిపటేల్ ప్రభు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ విద్యార్థులను అసాధారణ స్థాయికి తీసుకెళ్లినటువంటి విద్యా సంస్థ శాంతినికేతన్ విద్యాలయం అని గర్వంగా తెలియజేస్తున్నాం అన్నారు గతంలో చాలామంది విద్యార్థులు ఇండియన్ రూపీ లో మరియు రామగుండం జన్ కో లో మరియు జె యన్ టి యు లో విజ్ఞాన శాస్త్రవేత్త చిత్రం మీదిగా మరియు బీటెక్ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విధంగా ఈరోజు ఎంబిబిఎస్ పూర్తి చేసుకొని మాస్టర్ ఆఫ్ సర్జికల్ (యం ఎస్ ) నందు మా పాఠశాల పూర్వ విద్యార్థులు డి శ్రావణి మరియు శ్రీశైలం లు ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రభుత్వ మెడికల్ కళాశాల యందు ఫ్రీ సీట్ పొందినందుకు విద్యార్థులను పాఠశాల యాజమాన్యం మాలి పటేల్ ప్రభు ఘనంగా సన్మానించారు. ఇంతటి విద్యావంతులను తయారుచేసిన ఉపాధ్యాయులకు పాఠశాల ఎల్లవేళలా రుణపడి ఉంటుందని అన్నారు .మరెన్నో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రస్తుత ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.

## అల్లాదుర్గంలో అక్రమ బియ్యం పట్టివేత

**అల్లాదుర్గం ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి)**బీహార్ నుండి అల్లాదుర్గం మండలానికి తరలిస్తున్న అక్రమ బియ్యం లారీని అల్లాదుర్గం పోలీసులు పట్టుకున్నారు. బీహార్ రాష్ట్రంలోని ప్రైవేటు వ్యక్తుల నుండి దొడ్డ రకం బియ్యం లారీల్లో రవాణా చేస్తూ అల్లాదుర్గం మండలంలోని శ్రీ సాయి బిన్నీ రైస్ మిల్ కు తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని స్థానిక స్టేషన్ కు తరలించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న బియ్యం సుమారు 42 టన్నులు, దీని విలువ 11 లక్షల 13 వేల 77 రూపాయల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. బియ్యం తరలింపుకు సంబంధించిన ధ్రువపత్రాలు సరిగ్గా లేనందున అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సివిల్ సప్లాయి అధికారులకు సమాచారం అందించి పూర్తి స్థాయి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని ఎస్సై శంకర్ తెలిపారు.



# నన్ను ఆదరించి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు

## 13వ వార్డు కౌన్సిలర్ ఎర్ర విశాల నాగరాజు గౌడ్

**సదా శివ పేట ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి:** 13 వార్డులో నన్ను ఆదరించి గెలిపించినందుకు వార్డు ప్రజలకు. నా గెలుపుకు కృషి చేసిన 13వ వార్డుపార్టీ ఇంచార్జ్ ది దిగి నాగేష్. తదితర పార్టీ శ్రేణులకు కౌన్సిలర్ ఎర్ర విశాల నాగ రాజ్ గౌడ్.పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజులలో వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తమ వంతునిస్వార్థ సేవలు అందిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహాయ సహకారాలతో వార్డు లోసమస్యలను తెలుసుకొని వాడు అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



ఆదరించి గెలిపించిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసిన కౌన్సిలర్ ఎర్ర విశాల నాగరాజుగౌడ్.

# వీబీ జి రామ్ జి పథకం. ఉపాధి కూలీలకు ప్రత్యేక సదా అవకాశం

కల్హే ర్. 20.ఫిబ్రవరి. ప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ వేసవి కాలంలో ఉపాధి కూలీలకు ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన ఉపాధి హామీ కూలీ పథకం ద్వారా రకరకాల పనులను చేసుకోవడంలో ముందుంటుందని ఇట్టి అవకాశాన్ని ప్రజలు మండలానికి చెందినవారు ప్రత్యేక ఉపాధి హామీ కూలిన సద్వినియోగం చేసుకోగలరని ఫీల్ అసిస్టెంట్ రఘువీర్ తెలిపారు.గ్రామీణ కూలీలకు 125 రోజుల పని హామీపూర్వపు ముగ్నరేగా (100 ) విబి జి రామ్ జి (125)' నీటి భద్రత 9 గ్రామీణ మౌలిక వసతులు పాత విధానం డిజిటల్ పారదర్శకత రైతులకు మేలు స్కీమ్స్ : ఉపాధికి మరింత గ్యారంటీ గ్రామీణ కూలీలకు 125 రోజుల పని హామీ వీబీ జి రామ్ జి ాాష్టవవవ: గ్రామీణ కూలీలకు 125 రోజుల ఉపాధి గ్యారంటీ / ముగ్నరేగా కొత్త పేరు భారతదేశ గ్రామీణ ఉపాధి వ్యవస్థలో చారిత్రాత్మక మార్పుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు కోట్లాది గ్రామీణ పేదలు, కూలీలకు జీవనాధారం కల్పించిన మహాత్మాగాంధీ




జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ముగ్నరేగా ) కు కొత్త రూపం ఇచ్చింది. ఇక నుంచి ఈ పథకం "వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) గా అమల్లోకి రానుంది. దీనినే సంక్షిప్తంగా వీబీ జి రామ్ జి స్కీమ్స్ గా పిలుస్తున్నారు. ఈబిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపడంతో ఇది అధికారికంగా చట్టంగా మారింది దీంతో గ్రామీణ ఉపాధికి మరింత గ్యారంటీ లభించనుంది.వీబీ జి రామ్ జి పథకం 303 199.వీబీ జి రామ్ జి స్కీమ్స్ అనేది ఎంజీఎన్ఆర్ఈజీఏ చట్టంలో సంస్కరణలు చేస్తూ రూపొందించిన కొత్త ఉపాధి హామీ చట్టం. వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ ఉపాధి, మౌలిక వసతులు, జీవనోపాధిని బలోపేతం చేయడం దీని ప్రధాన ఉద్దేశం.ఈ పథకం కింద గ్రామీణ కూలీలకు ఏటా 125 రోజుల ఉపాధి హామీ ఆదునిక అవసరాలకు అనుగుణంగా పనుల ఎంపిక డిజిటల్ పారదర్శకం దుబాటులోకి రానున్నాం.




## పురపాలక సంఘం. బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం. కమిషనర్ శివాజీ.

సద సదాశివపేట ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి: పట్టణంలో వివిధ వార్డులలో బి కాకాఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన ఎనిమిది మంది కౌన్సిలర్ల 1.వాడు పని కృష్ణ.4 వార్డు నసీర్.6 వార్డునాగుల మానెమ్మ. 8వార్డ్ కొత్త గొల్ల సోమశేఖర్.10.వాడు సాతాని శ్రీశైలం.13 వ వార్డు ఎర్ర విశాల నాగరాజుగౌడ్. 24 వ వార్డు శబ్బం. 26వ వార్డు అపర్ణ శివరాజ్ పాటిల్ లను శుక్రవారం పురపాలక సంఘం సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్ శివాజీ ఆధ్వర్యంలో మున్సిపల్ సమావేశం మందిరంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కౌన్సిలర్ గా ఎన్నికైన ధ్రువపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ రాజేష్. వారి సిబ్బంది.

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

### సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ రమేశ్

నారాయణఖేడ్ ఫిబ్రవరి 20( ప్రజాజ్యోతి) పెండింగ్లో ఉన్న ఆశా వర్కర్ల వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ ఖేడ్ ఏరియా కార్యదర్శి రమేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నిజాంపేట మెడికల్ ఆఫీసర్ ధరణికి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.... ఆశ వర్కలకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18 వేల వేతనం అమలు చేస్తామని ఇచ్చిన మాట అమలు చేయాలని, ఆాలీజ, ర్రాలీజ టార్గెట్లను రద్దు చేయాలని అన్నారు. ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని దేశవ్యాప్తంగా ఒకే విధమైన పని పరిస్థితులు అమలులోకి తేవాలి వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు 20 రోజులు క్యాజువల్ సెలవులు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు నిర్ణయించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ ప్రకటించే వరకు పదవి విరమణ ఉండకూడదన్నారు. సీనియార్టీని బట్టి ఏఎన్ఎం పోస్టుల్లో పదోన్నతి కల్పించాలని ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 23న 'ఛలో హైదరాబాద్' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమం లో ఆశ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు స్వరూప,వజ్రమని, జమున,భాయ్, మల్లేశ్వరి, జ్యోతి, రుక్మిణి, సింధుజ తదితరులు ఉన్నారు.



# నర్సాపూర్‌లో హోరెత్తిన 'సేవాలాల్' జయంతి

నర్సాపూర్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి) గిరిజనుల ఆరాధ్య దైవం, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు నర్సాపూర్ పట్టణంలో అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పట్టణంలో గిరిజన సోదరులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. జై సేవాలాల్.. జై బంజారా.. నినాదాలతో పట్టణ వీధులు మారుమోగాయి. ఈ ర్యాలీలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు. సేవాలాల్ మహారాజ్ బోధనలు కేవలం గిరిజనులకే కాకుండా యావత్ సమాజానికి దిశానిర్దేశం చేస్తాయని కొనియాడారు. గిరిజన సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ మాట్లాడుతూ.. బంజారాల సంక్షేమానికి సేవాలాల్ మహారాజ్ చూపిన ఆధ్యాత్మిక మార్గం ఎంతో గొప్పదన్నారు.



కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్, కౌన్సిలర్లు చింతకుంట శ్రీకాంత్, మన్నే నిరంజన్, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, పలువురు బీజేపీ నాయకులు, గిరిజన యువకులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ, దుర్గమ్మ తల్లులకు ఘనంగా బోనాలు

వట్పల్లి ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి) వట్పల్లి మండలం బిజిలిపూర్ గ్రామంలో ఇంటి దేవత లైనటువంటి శ్రీ రేణుక ఎల్లమ్మ, దుర్గమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు.శివ సత్తుల సిగాలతో ,పోతురాజుల విన్యాసాలతో ఎంతో భక్తి శ్రద్ధలతో బోనాలు ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు.భోజనం ప్రకృతి. బోనం వికృతి. బోనం అంటే భోజనం. జానపదులు తమకు ఇష్టమైన గ్రామదేవతలకు



సమర్పించే నైవేద్యమే బోనం. దీన్ని కొత్తకుండలో వండి ప్రదర్శనగా వెళ్లి గ్రామదేవతలకు భక్తి ప్రపత్తులతో సమర్పిస్తారు. చిన్నముంతలో పానకం పోస్తారు. దానిపై దివ్వే పెట్టి బోనంజ్యోతి వెలిగించి అమ్మవారికి బోనం సమర్పిస్తారు.ఈ కార్యక్రమం లో నిరుడి నారాయణ కుటుంబ సభ్యులు, మరియు గ్రామ ఆడపడుచులు యువతీ యువకులు పాల్గొన్నారు.

# మట్టినమూనాల సేకరణ పై అవగాహన సదస్సు

అందోలు, ఫిబ్రవరి20, (ప్రజాజ్యోతి): అందోలు నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి మండలం, పోతులబోగుల గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ నందు మట్టి నమూనాల సేకరణ పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో నేల ఆరోగ్యం, మట్టి పరీక్ష ఆవశ్యకత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మొక్కలకు అవసరమైన పోషకాలు, వాటి ఆవశ్యకత, భూసార పరీక్ష చేయించడం వల్ల కలిగే ప్రయోజనాలు, మట్టి నమూనా సేకరించే విధానం గురించి క్లుప్తంగా వివరించగా విద్యార్థులు ఆసక్తిగా అనుసరించారు.



కార్యక్రమంలో 9, 10 తరగతులకు చెందిన విద్యార్థిని, విద్యార్థులతో పాటు అధ్యాపకులు అరుణ, రఘు, సుష్మ లు పాల్గొన్నారు.

# కలుషిత ఆహారం తిని 25 మంది విద్యార్థినిలు అస్వస్థత

## రేగోడు కస్తూర్బా గాంధీ గురుకులంలో ఘటన

## సకాలంలో చికిత్స అందించిన వైద్య సిబ్బంది



రేగోడ్ ప్రజా జ్యోతి ( ఫిబ్రవరి 20 ): రేగోడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని 25 మంది విద్యార్థినిలకు అస్వస్థత కు గురైన సంఘటన జరిగింది వివరాల్లోకి వెళితే గురువారం రాత్రి తిన్న ఆహారం కలుషితమవడంతో శుక్రవారం ఉదయం 20 మంది విద్యార్థినిలకు అలాగే ఎస్ ఎస్ సి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ సిబ్బంది నలుగురికి వాంతులు జరగడంతో వెంటనే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు తీసుకొని వెళ్లడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. వెంటనే ఆసుపత్రి సిబ్బంది చికిత్సను వేగ వంతం చేయడంతో విద్యార్థులు కోలుకున్నారని సిబ్బంది తెలిపారు .సంఘటన వివరాలు తెలుసుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ రేణుక ఘటన స్థలానికి చేరుకొని విద్యార్థినిలతో సంఘటన ఎలా జరిగిందని వివరాలు సేకరించారు అలాగే విద్యార్థులకు ధైర్యం చెప్పారు.




## బిఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రజా సమస్యలు తెలుసుకొని వార్డు అభివృద్ధికి కృషిచేయాలి

### గెలిపించినప్రజలకు కృతజ్ఞతలు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న.

సదాశివపేట ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి: పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన 1వాడు కౌన్సిలర్ పని కృష్ణ.4. నసీర్. 6. నాగుల మానెమ్మ.8. కొత్తగొల్ల సోమశేఖర్10. సాతాని శ్రీశైలం13. ఎర్ర విశాల నాగరాజుగౌడ్ 24. శబ్నం కలీం పటేల్ 26. అపర్ణ శివరాజ్ పాటిల్. లు గెలుపొందారని పార్టీ పట్టణ అధ్యక్షుడు చిల మల్లన్న శుక్రవారం పురపాలక సంఘం కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ. గెలుపొందిన పార్టీ కౌన్సిలర్లు తమ వాడు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకుని వార్డుల అభివృద్ధికి. కృషి చేయాలన్నారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపించినందుకు పార్టీ తరపున కౌన్సిల్ సభ్యుల తరపున పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్. మాజీవైస్ చైర్మన్. చింతగోపాల్. ప్రధాన కార్యదర్శి వీరేశం. కోడూరు అంజయ్య. కౌన్సిలర్లు కళిం పటేల్. అక్బర్ హుస్సేన్. సిహెచ్ సత్యనారాయణ.ఆదోని చంద్ర శేఖర్. జబ్బార్. దిద్దిగా నాగేష్. నాగరాజుగౌడ్. ధనంజ యగౌడ్. విజయ్. అక్షయ్ పార్టీ శ్రేణులు తదితరులు

## గిరిజన తండాలో బోరుబావి తవ్వించిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 20,:** శివ్వంపేట మండలం మల్లుపల్లి గిరిజన తండాలో మంచినీటికి తీవ్రంగా ఇబ్బంది కలగడంతో,తండా నాయకులు ఈ విషయాన్ని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త గారి దృష్టికి తీసుకువెళ్లారు, తక్షణమే స్పందించి,సొంత నిధులతో బోరుబావి తవ్వింఎ జేశారు.దీంతో తండా ప్రజలకు తాగునీటి సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభించింది.ఈ కార్యక్రమంలో మల్లుపల్లి తండా సర్పంచ్ కేతావత్ నరేష్,ఉప సర్పంచ్ విజయ్,ఉసిరికపల్లి సర్పంచ్ సుజాత కృష్ణారెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వార్డ్ సభ్యులు సబిత,పద్మ, మాజీ సర్పంచ్ గ్యాదరి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ దేవుని స్వామి,పిట్ల సత్యనారాయణ,రాజేష్,కేతావత్ హరిచంద్,కే తావత్ హటియా,కేతావత్ తుకారం,దేవుని మహేష్, రమేష్, సాయి, గోపాల్,రవి,రాజు,అమృత తదితరులు పాల్గొన్నారు.



# విఠలేశ్వర కరణ్ మహారాజ్ కృపతోనే ప్రజా సేవలో నిమగ్నం అవుతా గుల్లపు మచ్చేందర్

నారాయణఖేడ్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) విఠలేశ్వర, కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ కృపతోనే ప్రజా సేవలో నిమగ్నం అవుతానాని, జి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుల్లపు మచ్చేందర్ తెలిపారు. నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ నూతన గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుల్లపు మచ్చేందర్ పాల్గొని నూతన గృహంలో అడుగుపెట్టిన మహారాజ్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గృహప్రవేశం జరుపుకుంటున్న కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ జీవితం సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. విఠలేశ్వర, కరణ్ గజేంద్ర భారతి మహారాజ్



కృపతోనే ప్రజా సేవలో నిమగ్నం అవుతా నాని తెలిపారు. భగవంతుని సేవలో, ప్రజాసేవలో ఉన్న తృప్తి దీంట్లో లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు, నాయకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, నారాయణఖేడ్ మండల మాజీ జడ్పిటిసి రవీందర్ నాయక్, కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,బోరంచ గ్రామ నాయకులు నర్సింలు, నారాయణఖేడ్ మున్సిపల్ నాయకులు శ్రీకాంత్, హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి భక్తి జ్ఞానాన్ని అందిస్తున్న కరణ్ మహారాజ్ సేవలు అభినందనీయం మాజీ ఎమ్మెల్యే

భూపాల్ రెడ్డి నారాయణఖేడ్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) సమాజానికి భక్తి జ్ఞానాన్ని అందిస్తున్న కరణ్ భారతి గజేంద్ర మహారాజ్ సేవలు అభినందనీయం అని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తెలిపారు. కరణ్ గజేంద్ర భారతి మహారాజు నారాయణఖేడ్ పట్టణంలో నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారి ఆశీర్వాదాలు తీసుకున్నరు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షెత్కార్,సర్పంచ్ సిద్దు, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, నాయకులు నరసింహారెడ్డి, మల్గొండ, సురేష్, తదితరులు పాల్గొన్నారు..



# రేగోడ్ మండల కస్తూర్భ గురుకులపాఠశాలలో ఫుడ్ పాయిజన్ - ఫోన్ చేసి విద్యార్థుల పరిస్థితి అడిగి తెలుసుకున్న అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

రేగోడ్ ప్రజా జ్యోతి (20 ఫిబ్రవరి):25 మంది విద్యార్థులకు, 04 ఉపాధ్యాయులకు అస్వస్థత.రేగోడ్ మండలం కస్తూర్భ పాఠశాలలో శుక్రవారం నాడు ఫుడ్ పాయిజన్ జరిగి 25 మంది విద్యార్థులకు వాంతులు, వీరేచనలతో అస్వస్థతతో ఇబ్బంది పడ్డారు. నిన్న మధ్యాహ్నం భోజనం చేసిన 04 ఉపాధ్యాయులకు కూడా అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గారు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ ను,ప్రిన్సిపాల్ ను పోన్ చేసి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లను కోరారు.క్రాంతి కిరణ్ ఆదేశాలతో మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కస్తూరిబ



పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపాల్ తో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్ విద్యార్థులకు మంచి వైద్యం అందించాలని, నాణ్యమైన భోజనం అందించాలని కోరారు.వారి వెంట పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్,మాజీ ఎంపిటిసి గొల్ల నర్సింలు,మాజీ సర్పంచ్ నర్సింలు,గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్,మాజీ యూత్ అధ్యక్షులు రాజ్ కమల్, యూత్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్, నాయకులు సంగారెడ్డి, గొల్ల కృష్ణ మూర్తి,నర్సింగ్ రావు ఉన్నారు.



# సేవాలాల్ మహారాజ్ అందరికీ ఆదర్శప్రాయుడు..

## ఘనంగా 287వ జయంతి వేడుకలు

### పాల్గొన్న అదనపు కలెక్టర్ నగేష్, ఎమ్మెల్యే సునీత రెడ్డి

నర్సాపూర్ ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి) సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ఎమ్మెల్యే సునీత రెడ్డి కొనియాడారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకుని బంజారాలు భారీ ర్యాలీ నిర్వహించారు. అదనపు కలెక్టర్, ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ.. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో సేవాలాల్ మహారాజ్ కృషి వెలకట్టలేని దన్నారు. వారి ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని, ఆయన బోధనలు నేటికీ ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరారు. బంజారాల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ ర్యాలీలో గిరిజన వేషధారణలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, బంజారాలు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి అధికార కాంగ్రెస్ కే సాధ్యం

**ఇంద్రమ్మ ఇండ్ల గృహప్రవేశాలు.**

**పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన టీజీఐ ఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.**

సదాశివపేట ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి: గ్రామాల అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీ తోనేసాధ్యమని. టీజీ ఐ ఐ సి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి శుక్రవారం మండలంలోని అంకెనపల్లి. ఎల్లారం. కోల్కూర్. నిజాంపూర్. గ్రామాలలో ఇంద్రమ్మ ఇండ్ల గృహప్రవేశం. గృహప్రవేశం మరియు వెల్టూరు గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోసి. గ్రామంలో 20 లక్షలతో సిసి రోడ్. కల్వర్టు నిర్మాణం పనులు ప్రారంభించారు. ఎల్లారం గ్రామంలో మహిళా శక్తి భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ అభివృద్ధి పేద ప్రజల సంక్షేమాలు అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే సాధ్యమని. ఇచ్చిన హామీలుతూచా తప్పకుండా అమలు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని. గ్రామాల అభివృద్ధికి పార్టీ పెద్దలు జగ్గారెడ్డి. నిర్మల జగ్గారెడ్డి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. రానున్న జెడ్పిటిసి. ఎంపీటీసీ ఎన్నికల్లో జెడ్పి. మండల పరిషత్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి .మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ. సర్పంచ్ ఫోరంఅధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ పెద్దలు మాణిక్ రెడ్డి. నిజాంపూర్ గ్రామ సర్పంచ్ తులసి సత్యనారాయణ. పట్లోళ్ల సంఘన. సర్పంచ్ దుర్గాప్రసాద్. బాబు. ఆంజనేయులు. విట్టల్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు









# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

## నీలం మధు ముదిరాజ్....

### పెద్ద శంకరంపేటలో ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహావిష్కరణ.....

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి,; భక్తి మార్గం ద్వారానే మనిషికి సంపూర్ణ మానసిక ప్రశాంతత లభిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం ఉత్తులూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో గంగమ్మ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ.. గ్రామాలు ఆధ్యాత్మికంగా వెల్లివిరిసినప్పుడే ప్రజల మధ్య సోదరభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, పాడిపంటలతో గ్రామాలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిరుడి శ్రావణిసాయిలు, మాజీ సర్పంచ్ మంద మల్లేష్, సతీష్, పెంటయ్య, దుర్గయ్య, బ్యతయ్య, చంద్రయ్య, సాయిలు, దశరథ్, సాయిలు, సంగయ్య, అశోక్, రాములు, పెంటన్న, ఈర గౌడ్, ఉత్సవ నిర్వాహకులు, గ్రామ పెద్దలు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...